పేజీలు: 7 నయాపైసలు ANDHRA JANATHA

HYDERABAD Rego No: H 631

ఆంధ్రజనత

హైద్రాబాద్, శుక్రవారం 30-10-1959

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

సంపుటి 5 సంచిక 125

శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్

2-11-59 తేదీన తిరుపతి నుండి, శ్రీరంగం, [illegible] రామేశ్వరం, మధురై, కన్యాకుమారి వగైరా 45 క్షేత్రములు దర్శించును

-: సంపూర్ణ దక్షిణ దేశ యాత్ర :-

రెండు పూటలు బ్రాహ్మణ భోజనం, స్నాన పుణ్య నాదులకు కాగల గుర్రం బండి కూలీలు, మరియు ఖర్చులు, సత్రం బాడుగలు వగైరా లన్నీ రూ. 125/-లు మాత్రమే.

వివరములకు:- K. S. చౌదరి, బి. ఏ. తిరుపతి, చిత్తూరు జిల్లా.

తండ్రి – కొడుకూ తల్లి – కోడలూ అందరూ చదివి ఆనందించ గలిగే

గీతా తాత్పర్య బోధిని

శ్రీ అనుముల రామశర్మ ప్రణీతము

20 చిత్రపటములతో 3 రు

రాయలు అండ్ కో, మద్రాసు-1.

కమతాల పరిమితిపై అంతిమ నిర్ణయం రాష్ట్రానిదే

కేంద్రం అవకాశం ఇచ్చినట్టు రెవెన్యూ మంత్రి ప్రకటన

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు ఒకే గరిష్ఠ ప్రమాణం ఉంటుందని స్పష్టీకరణ

హైద్రాబాదు, అక్టోబరు 29

రాష్ట్రంలో కమతాల గరిష్ఠ పరిమితి నిర్ణయించే విషయంలో తుదినిర్ణయంచేసే బాధ్యతను ప్రజాస్వామ్య సంఘ రాష్ట్ర ప్రభుత్వానికే ఇచ్చినదని రెవెన్యూ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేడిక్కడ వెల్లడించారు. దీనికి సంబంధించిన బిల్లును శాసన సభచే సమావేశంలో కాని, బడ్జెట్ సమావేశంలోకాని ప్రతిపాదించగలరని అన్నారు.

ఈ విషయంలో శాసన సభల జాయింట్ సెలక్టు కమిటీ తన కార్యక్రమాన్ని ఈ అసెంబ్లీ సమావేశాలలో బిల్లు ప్రతిపాదనకు వీలుగా తగినంత ముందుగా పూర్తి చేయడం కష్టమనే భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బిల్లును ప్రతిపాదించడానికి వీలుపడకపోతే బడ్జెట్ సమావేశంలో ప్రతిపాదించడం జరుగుతుందని శ్రీ రంగారెడ్డి వివరించారు.

సాలీనా 5400 నికరాదాయాన్నిచ్చే భూమి గరిష్ఠపరిమితిగా ప్రస్తుతానికి నిర్వచింపబడిందనీ, ఆ నిర్వచనం ప్లానింగ్ కమిషన్ ఆమోదంతోనే జరిగిందనీ ఆయన అన్నారు. ఈగరిష్ఠపరిమితి ఆదాయం 3600 లుండాలని ప్లానింగ్ కమిషన్ మొదట్లో తనకు తెలియచేసిందని చెప్పారు. ఈ ఆదాయాన్ని తగ్గించడంవల్ల కలిగే ఇబ్బందులను తాను ప్లానింగ్ కమిషన్‌కు వివరించి చెప్పినట్టు శ్రీ రంగారెడ్డి వెల్లడించారు. ప్రథమంలో ఈ మార్పు చెయ్యడం పెద్ద కష్టమయేది కాదని, కాని ప్రస్తుతం ఈ పరిమితి తగ్గింపు సాధ్యంకాదని ఆయన అన్నారు.

ప్రభుత్వం రైతుల వద్ద నుంచి భూములను లాగుకోవాలని ప్రయత్నిస్తున్నదన్న ప్రచారంచేస్తున్నదనీ, ఇంకా గోడమీద పిల్లివాటంలో ఉన్న వ్యక్తులు కూడా ఉన్నారనీ శ్రీ రెడ్డి వెల్లడించారు. ఇటువంటి వారు తమ భవిష్యత్కార్యక్రమాన్ని ఇంకా నిర్ణయించుకోలేదనీ, గరిష్ఠ పరిమితి స్పష్టంగా నిర్ణయింపబడ్డాక వీరు రంగంలోకి రావచ్చనీ ఆయన అన్నారు.

మన రాష్ట్రంలో ఉన్న ఇబ్బందులను ప్లానింగ్ కమిషన్ గుర్తించినా, దేశం అంతా ఒకే పద్ధతి అనుసరించాలని వివరించిందని శ్రీ రెడ్డి అన్నారు. ఆ తరువాత ఈ విషయంలో తాను కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీని, ప్లానింగ్ మంత్రి శ్రీ నందాను కలుసుకొని పరిస్థితిని వివరించానని, ఆ తరువాత ఈ విషయంలో నిర్ణయాధికారం రాష్ట్ర ప్రభుత్వానికే వదలి పెట్టడానికి ప్లానింగ్ కమిషన్ అంగీకరించిందనీ శ్రీ రంగారెడ్డి వెల్లడించారు.

నవంబర్ 10, 11 తేదీలలో జరుగనున్న కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల సమావేశం ఈ విషయాన్ని చర్చిస్తుందని కూడా శ్రీ రంగారెడ్డి అన్నారు. ప్రస్తుతం పంచాయతీ సమితులఎన్నికలు జరుగుతున్నందు వల్ల ఈ సమావేశాన్ని మరో తేదికి వాయిదా వేయమని కొందరు సభ్యులు కోరారనీ, కాని వాయిదా వేసే విషయం ఇంకా నిర్ణయం జరగలేదని శ్రీ రెడ్డి అన్నారు.

ఉభయ ప్రాంతాలకు ఒకే పద్ధతి

ఎవరకు గరిష్ఠ ప్రమాణం ఎంత మొత్తాన్ని నిర్ణయించినా, దానిని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెండింటిలో నూ అమలు చేస్తామని ఆయన స్పష్టీకరించారు. ఆంధ్ర ప్రాంతానికి ఒక గరిష్ఠపరిమితీ, తెలంగాణాప్రాంతానికి మరో గరిష్ఠ పరిమితీ నిర్ణయించడం జరగదనీ, ఈ పరిమితి ఆదాయం మీద కాక భూ పరిమితి మీద ఆధారపడి ఉంటుందనీ ఆయన అన్నారు.

జాయింటు సెలక్టు కమిటీ ఇంకా తన పని పూర్తి చేయలేదనీ, ఈ కమిటీ పర్యటన కార్యక్రమం డిసెంబర్ 2వ వారంలో పూర్తవుతుందనీ ఆయన అన్నారు.

అందు వల్ల వచ్చే శాసన సభ సమావేశంలో బిల్లు ప్రతిపాదించడానికి వ్యవధి ఉండదని తాను అనుమానిస్తున్నానని ఆయన అన్నారు. వచ్చే సమావేశానికి బిల్లు సిద్ధం కాకపోతే బడ్జెట్ సమావేశంలో దానిని ప్రతిపాదించగలమని ఆయన అన్నారు.

మినహాయింపులు

వ్యవసాయాదాయానికి గరిష్ఠ పరిమితిని నిర్ణయించినప్పుడు ఉండే మినహాయింపులు, ఈ విషయంలో ప్లానింగ్ కమిషన్ చేసిన సిఫార్సులకు అనుగుణంగా ఉంటాయని ఆయన అన్నారు.

(మిగతా 4 వ పేజీలో)

భాక్రా పవర్‌హౌస్ మరమ్మతు

25 లక్షలు ఖర్చు కాగలదట

న్యూఢిల్లీ, అక్టోబర్ 29

ఇటీవల ప్రమాదానికి గురి అయిన భాక్రా ఆనకట్ట ఎడమవైపు పవర్ హౌస్‌ను మరమ్మతు చేయటానికి 25 లక్షల రూపాయలవరకు ఖర్చు కాగలదని తెలుస్తున్నది.

పవర్ హౌస్‌లో నిండినీటినైతే పూర్తిగా తొలగించారు పవర్ హౌస్‌లో పర్యటిస్తున్న యంత్రాలను ఇప్పుడు పరిశీలించిచూస్తే అదిలోభయపడిన దానికంటే తక్కువగానే నష్టం కలిగిందనీ, 25 లక్షల రూపాయల ఖర్చుతో మరమ్మతులు పూర్తిచేయవచ్చుననీ తేలినది.

వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని రాజీనామా

హైద్రాబాద్, అక్టోబర్ 29

కొడగండ్ల పంచాయతీ సమితి ఎన్నికల సందర్భంగా పార్టీలో ఏర్పడిన విభేదాలను పురస్కరించుకొని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ యతి రాజారావు కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

కొడగండ్ల బ్లాక్‌లో 37 పంచాయతీలున్నవి. వీటిలో 31 పంచాయతీలను కాంగ్రెస్ వశపరుచుకున్నది. ఈ విధంగా కొడగండ్ల పంచాయతీ సమితిలో కాంగ్రెస్ పార్టీకి 31 స్థానాలు లభించినవి. మిగిలిన ఆరుగురు కమ్యూనిస్టులు.

పంచాయతీ సమితికి కో ఆప్ట్ చేసుకోవలసిన స్థానాలకు పార్టీ తరఫున నిలబెట్ట వలసిన అభ్యర్థులను నిర్ణయించటానికి ఇటీవల కొడగండ్ల పంచాయతీ సమితి కాంగ్రెస్ పార్టీ సమావేశమైనది. ఇందుకుగాను పార్టీలో జరిగిన ఓటింగ్‌లో శ్రీ యతి రాజారావుగారి అభ్యర్థులు ఓడిపోయారు. కాని ఆ తర్వాత పంచాయతీ సమితిలో కోఆప్టెడ్ సభ్యులను ఎన్నుకోవటానికి జరిగిన ఎన్నికలో ఒకరు మినహా మిగతా కాంగ్రెస్ సభ్యులందరూ ఓడిపోయారు.

పార్టీ స్థాయిలో జరిగిన ఎన్నికలలో దౌర్జన్యాలు జరిగినవని ఆరోపిస్తూ శ్రీ యతి రాజారావు కాంగ్రెస్ పార్టీ నుంచి నిష్క్రమించారు. ఇకముందు ఈయన స్వతంత్రుడుగా వ్యవహరిస్తారట.

కొడగండ్ల పంచాయతీ సమితి అధ్యక్ష పదవికి నవంబర్ 8 వ తేదీన ఎన్నిక జరుగుతుంది.

చైనా దురాక్రమణ పట్ల ఎర్నాకులం విద్యార్థుల నిరసన

ఎర్నాకులం, అక్టోబర్ 29

ఉత్తర సరిహద్దులలో చైనా దురాక్రమణ పట్ల నిరసనగా ఇక్కడ రెండు కళాశాలల విద్యార్థులు తరగతులకు హాజరు కాకుండా నిరసన ప్రదర్శనలు చేసారు.

విద్యార్థులు రాని కారణంగా కళాశాల నేటికి మూసివేసినట్టు అధ్యాపకులు ప్రకటించారు.

కమ్యూనిస్టులు నిర్వహించే విద్యార్థి ఫెడరేషన్ నాయకుడు శ్రీ ఆంటోనీ థామస్ చైనా దురాక్రమణను తీవ్రంగా ఖండించారు.

పశ్చిమ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం

పారిస్, అక్టోబర్ 29

పశ్చిమ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం వచ్చే డిసెంబర్ 15 వ తేదీ పారిస్‌లో జరుగుతుందని ఫ్రెంచి విదేశాంగ మంత్రి మారిస్ కోకడీమర్ ఫ్లీ నేడు ఫ్రెంచి జాతీయ అసెంబ్లీ విదేశ వ్యవహారాల సంఘానికి తెలయజేశారు.

సెలిబిస్ తిరుగుబాటు నాయకుని లొంగుబాటు

జకార్తా, అక్టోబర్ 29

దక్షిణ సెలిబిస్‌లోని దారుల్ ఇస్లాం (అతివాద ముస్లిం సంస్థ) అధ్యక్ష నాయకుడు కాహార్ ముజక్కార్ ప్రభుత్వానికి లొంగిపోవటానికి సంసిద్ధత ప్రకటించినట్టు ఇండోనీషియా వార్తా సంస్థ "అంటారా" నేడు వెల్లడించినది.

గత ఎనిమిదిసంవత్సరాలుగా తిరుగుబాటు చేస్తున్నాడు కుముజక్కార్ నాయకత్వం వహించారు.

మెక్సికో కోస్తాలో తుపాను బీభత్సం

మెక్సికోసిటి, అక్టోబర్ 29

మెక్సికో పశ్చిమ కోస్తాలో తుపాను బీభత్సం వల్ల 74 మంది మరణించారనీ, 700 మంది గాయ పడ్డారనీ అధికారికంగా ప్రకటించారు.

అయితే మృతుల సంఖ్య 200 వరకు ఉంటుందని అనధికార వార్తలు వచ్చాయి.

మూడు వాణిజ్య నౌకలు సముద్రంలో మునిగి పోయాయి.

హైద్రాబాద్ జిల్లాలో పంచాయతీ సమితులు

హైద్రాబాద్, అక్టోబర్ 29

హైద్రాబాద్ జిల్లాలో పంచాయతీ సమితులు నవంబర్ 1 వ తేదీ నుంచి ప్రారంభించబడతాయి. వికారాబాద్, హోమిన్‌పేట పంచాయతీ సమితులకు ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం జరుపుతారు.

బొంబాయి రాష్ట్రం భవితవ్యం

వచ్చే నెలారంభంలో పరిష్కారం సంభవం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28

బొంబాయి ద్విభాషా రాష్ట్ర విభజన సమస్య పరిష్కారానికిగాను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నియమించిన ఉప సంఘం వచ్చే నవంబర్ నెలారంభంలో మరోసారి సమావేశమై తుది నిర్ణయాలను గైకొనగలదని కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ నేడు ఇక్కడ ప్రకటించారు.

మరి కొందరు విదర్భ నాయకులను కలుసుకొనటానికి నిశ్చయించారనీ, వచ్చే సమావేశంలో హాజరు కావలసిందిగా విదర్భ నాయకులను ఆహ్వానించగలమనీ ఆమె అన్నారు.

వర్కింగ్ కమిటీ ఉప సంఘం నేడు మూడు గంటల సేపు సమావేశమైనది. తిరిగి నవంబర్ 10 వ తేదీన సమావేశం జరుగుతుంది.

నేటి సమావేశంలో విదర్భ సమస్యపై చర్చ జరిగినట్టు తెలుస్తున్నది.

కమిటీ హోం మంత్రి పండిట్ పంత్ అధ్యక్షతన సమావేశమైనది.

శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ ఢేబర్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

విదర్భ శాసన సభ్యుల బెదిరింపు

ప్రత్యేక విదర్భ రాష్ట్రం ఏర్పాటు చేయని పక్షంలో శాసన సభ సభ్యత్వాలకు రాజీనామా చేయగలమని నాలుగు విదర్భ జిల్లాలకు చెందిన శాసన సభ్యులు శ్రీమతి ఇందిరా గాంధీకిఒక మెమొరాండంసమర్పించారు.

అయితే ఈ విషయంపై వ్యాఖ్యానించటానికిహైకమాండ్ వర్గాల వారు నిరాకరించారు.

ఈ విషయం తనకేమీ తెలియదని శ్రీమతి ఇందిరాగాంధీ విలేఖరుల ప్రశ్నకు జవాబు చెప్పారు.

హిందీలో వైజ్ఞానిక గ్రంథాలకు బహుమతులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29

వైజ్ఞానిక, సాంకేతిక శాస్త్రాలలో ఇంత వరకు ప్రచురించని హిందీ గ్రంథాలకు ఒక్కొక్కటి 1500 రూపాయలు విలువ గల 20 బహుమతులను ప్రదానం చేయటానికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిశ్చయించినది.

ఇతర భాషల నుంచి తర్జుమా చేసిన ఉత్తమ గ్రంథాలకు గాని, స్వయంగా రచించిన గ్రంథాలకు గాని పై బహుమతులు ఇస్తారు. అయితే అవి ఇంత వరకు ప్రచురించబడని గ్రంథాలై ఉండటం అవసరం.

కేంద్ర ప్రభుత్వానికి విపరీతాధికారాలు

కేరళ కమ్యూనిస్టు పార్టీ విమర్శ

ఎర్నాకులం, అక్టోబర్ 29

కేంద్ర ప్రభుత్వంలో అధికార కేంద్రీకరణ ఎక్కువై వాస్తవానికి రాష్ట్రాలకు ఎటువంటి అధికారం లేకుండా పోతున్నదని కేరళ కమ్యూనిస్టు పార్టీ తన ఎన్నికల ప్రణాళిక ముసాయిదాలో విమర్శించింది.

ఈ ముసాయిదా జిల్లా సంఘాల అభిప్రాయాలకు పంపబడింది. జిల్లా సంఘాల అభిప్రాయాల దృష్ట్యా ఈ ప్రణాళికలో అవసరమైన మార్పులను చేసి కేంద్ర కమ్యూనిస్టు పార్టీ ఆమోదానికి ఈ ముసాయిదాను రాష్ట్ర కమిటీ సమర్పిస్తుంది. సహకార ప్రాతిపదికపై గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి, పారిశ్రామికాభివృద్ధి సాధనకూ ఒక సప్తవర్ష ప్రణాళికను తయారు చేయగలనని ఈ ముసాయిదాలో కమ్యూనిస్టు పార్టీ వివరించింది.

పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్రస్థాయిలోను, జిల్లాల స్థాయిలోనూ ప్రత్యేక బోర్డుల స్థాపన, భూమిని రైతులకు స్వాధీనం చేసినట్ట పరిహారాన్ని పొందిన భూస్వాములను ఆ పరిహార మొత్తాన్ని పారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడి పెట్టేటట్లు ప్రోత్సహించడం, కొంత మొత్తానికి మించి జీతాలు సంపాదించే వారి నుండి నిర్బంధంగా అప్పులు సేకరించడం మొదలైన చర్యలు ఈ ముసాయిదాలో వాగ్దానం చెయ్యబడ్డాయి.

పర్భాల తాలూకాలో కమ్యూనిస్టు రాజీనామా

వరంగల్, అక్టోబర్ 29

పర్భాల తాలూకా కమ్యూనిస్టు పైతు సంఘ కార్యదర్శి శ్రీ కె. నరసింహారెడ్డి, కమ్యూనిస్టు పార్టీ జాతీయ విరుద్ధ చర్యలకు నిరసనగా ఆపార్టీ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. కాంగ్రెస్‌వలే కమ్యూనిస్టు పార్టీ కూడా స్వార్థపరుల కూటమిగా దిగజారి పోతున్నదని వారు విమర్శించారు కూడా.

నిరాయుధీకరణ సమస్య

సమితి రాజకీయ సంఘంలో తీర్మానానికి అన్ని దేశాల సమర్థన

ఐక్యరాజ్య సమితి, అక్టోబర్ 29

నిరాయుధీకరణ విషయంపై ప్రాచ్య, పాశ్చాత్య రాజ్యాల మధ్య రాజీ ఏర్పడటానికి వీలైనంత త్వరగా వివరాలు సిద్ధపరచాలని జెనీవాలో వచ్చే సంవత్సరారంభంలో సమావేశం కానున్న పది రాజ్యాల వారిని కోరుతూ ఐక్యరాజ్య సమితిలోని మొత్తం 82 దేశాల ప్రతినిధులు సమితి రాజకీయ సంఘంలో తీర్మానం ప్రవేశపెట్టారు.

ఈ తీర్మానాన్ని మేము ప్రతిపాదిస్తామంచే మేము ప్రతిపాదిస్తామని అన్ని దేశాల వారు ముందుకు రావడం వల్ల అసలు తీర్మాన ప్రతిపాదనలోకొంచెం ఆలస్యం జరిగింది. తీర్మానాన్ని లాంఛనంగా ప్రవేశపెట్టటం అనే తతంగం లేకుండానే అమెరికా ప్రతినిధి తన తొలి ప్రసంగంలోనే తీర్మానాన్ని ప్రవేశ పెట్టేశారు. సోవియట్ ఉప విదేశాంగ మంత్రి వాసిలీ కర్నుట్సోవ్ తీర్మానాన్ని బలపరుస్తూ "మే పరతు కృశ్చేవ్ నిరాయుధీకరణ ప్రతిపాదనలు ఆమోదిస్తే మరీ బాగుండేదనీ,కొంత వరకు రాజీగా ఈ తీర్మానాన్ని రష్యా బలపరుస్తున్న" దన్నారు.

చిత్తు తీర్మానంలో సోవియట్ ప్రధాని కృశ్చేవ్, బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్, ప్రభృతులు సమర్పించిన నిరాయుధీకరణ ప్రతిపాదనలన్నింటిని జెనీవా దశరాజ్య కమిటీకి సమర్పిస్తూన్నట్లు 'పేర్కొన్నారు. ఈ దశరాజ్య కమిటీలో బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, సోవియట్ రష్యా, కెనడా, ఇటలీ, పోలండ్, జకోస్లోవేకియా, రుమేనియా, బల్గేరియాలకు సభ్యత్వంవుంది.

తీర్మానంపై 30 మంది ప్రతినిధులు మాట్లాడడానికి వీలుగా సోమవారం సాయంత్రం దాక చర్చను పొడిగిస్తూ, అధ్యక్షులు డాక్టర్ వరంజీ మాట్ (ఆస్ట్రియా) నేటి రాత్రి ప్రకటించారు.

ఆరమ్స్‌కోసోరే మాట్లాడుతూ ఉభయ పక్షాలు సహన, సమాధాన తత్వాలు ప్రదర్శించాయనీ, ఇది చాలా అరుదైన సంఘటననీ అంటూ, దశరాజ్య సంఘ సమావేశ సఫలతకిది శుభసూచకమన్నారు.

రికార్డుగదిలో ప్రేలుడు

ఇరువురికి గాయాలు

రాజమండ్రి, అక్టోబర్ 27

బాయిలర్ ఇన్‌స్పెక్టర్, ఆఫీస్ రికార్డు గదిలో శేషగిరిరావు అనే హెడ్ గుమాస్తా గత రాత్రి భోజనం చేస్తూండగా, ఆయనకు అన్నం తెచ్చిన కుమారుడు, ప్రక్కనే బాణసంచా మందు కలుపుకుంటున్న సందర్భంలో ప్రేలుడుసంభవించింది. తండ్రి, కుమారులిద్దరకు దెబ్బలు తగిలాయి.

ఆఫీస్ రికార్డు మాత్రం తగులబడలేదు. కుర్రవాని పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

నెహ్రూ ఇంటిముందు ప్రదర్శనలు

చైనాపట్ల విధానానికి నిరసన

న్యూఢిల్లీ, అక్టోబర్ 29

సరిహద్దులలో తిష్ఠవేసుకొనిఉన్న చైనా సైనికులను వెనక్కి నెట్టివేయాలని కోరుతూ ఢిల్లీ సోషలిస్టు పార్టీకి చెందిన 50 మంది వలంటీర్లు నేడు నెహ్రూ ఇంటి ముందు ప్రదర్శనలు జరిపారు.

ప్రదర్శకులు దీనికి ముందు వీధులన్నీ తిరిగి "చైనా వారిని సరిహద్దుల నుంచి ఖాళీ చేయించాలి. లేదా ప్రధాని పదవిని వదులు కోవాలని" నినాదాలు చేశారు.

భారత విదేశాంగ విధానాన్ని విమర్శిస్తున్న ఒక నివేదికను కూడా [illegible]

నైరుతి ఆఫ్రికా భవితవ్యం సమస్య సమితిలో ఇండియా తీర్మానం ప్రతిపాదన

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 29

నైరుతి ఆఫ్రికా పట్ల దక్షిణ ఆఫ్రికా నైతిక బాధ్యతలను పునరుద్ఘాటిస్తూ ఈ విషయంలో ఐక్యరాజ్య సమితితో దక్షిణాఫ్రికా వెంటనే రాజీ సంభాషణలు ప్రారంభించాలని కోరుతూ, ఇండియాతో సహా 22 దేశాల తరఫున ఒక తీర్మానాన్ని 82 మంది సభ్యులు గల ఐక్యరాజ్య సమితి చతుర్థ కమిటీలో శ్రీ కృష్ణ మీనన్ ప్రవేశ పెట్టారు.

అంతర్జాతీయ ధర్మ కర్తృత్వం ప్రాంతం వుండాలని ఐక్యరాజ్య సమితి నిర్ణయించిన ప్రాంతాల విషయమై ప్రస్తుతం ఉన్న ఐక్యరాజ్య సమితి శాశ్వత కమిటీతో గాని, ముందుముందు యీ విషయమై నియమింపబడే యితర కమిటీలతో గాని దక్షిణాఫ్రికా రాజీ సంభాషణలు సాగించాలని తీర్మానం ఉద్ఘాటిస్తోంది.

ధర్మ కర్తృత్వ సంఘానికి గాక నాల్గవ కమిటీకి కొంత సమాచారం అందించడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఆమోదించినట్లు లాటిన్ వర్గాలలో అనుకుంటున్నారు. నాల్గవ కమిటీ కేవలం ధర్మ కర్తృత్వ ప్రాంతాల విషయమే గాక, స్వపరిపాలనాధికారం లేని యితర ప్రాంతాల విషయం కూడా చూస్తుంటుంది. కాబట్టి ఆ కమిటీకి తన అధికారంలో వున్న నైరుతి ఆసియా దేశాల విషయమై కొంత సమాచారం యివ్వడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఆమోదించిందట.

ఏదో విధంగా కొంత సమాచారం లభిస్తున్నందుకు శ్రీ కృష్ణ మీనన్ ఆ కమిటీలో సంతోషాన్ని వ్యక్త పరచారు. నైరుతి ఆసియా దేశాల ప్రతిలో ఐక్యరాజ్య సమితి, దక్షిణాఫ్రికాలు రాజీగా మార్పు తీసుకురా నున్నట్లు వారు వెలిబుచ్చారు. గతంలో పరిస్థితి ఎలా ఉన్నా నేటి పరిస్థితుల్లో ప్రజల సర్వతంత్ర స్వతంత్రాధికారాన్ని ప్రశ్నించే అధికారం ఎవ్వరికీ లేదు.

ఐక్యరాజ్య సమితికి అవసరమైన భోగట్టా అందించ కుండా దక్షిణాఫ్రికా దాచి వుంచడానికి వీలులేదని ప్రపంచ న్యాయస్థానం వారు సలహా పూర్వక అభిప్రాయాన్ని యిచ్చిన తర్వాత, ఐక్యరాజ్య సమితి యొక్క అజమాయిషీ అధికారం ప్రశ్నింప రానిదిగా తేలిపోయింది. ధర్మ కర్తృత్వం పాలన క్రింద వున్న ప్రాంతాలపై ఇతర దేశాలు వేటికీ సార్వభౌమాధికారాలు చెందవు. నైరుతి ఆఫ్రికా నానాజాతి సమితికి చెందిన ప్రాంతం కాదనీ, దక్షిణ ఆఫ్రికా సార్వభౌమ్యం ఆ ప్రాంతం పై చెల్లదనీ శ్రీ మీనన్ హెచ్చరించారు.

తీర్మానం ఆమోదించ బడటంతో, ప్రపంచ జాతుల యెడ తన ధర్మాన్ని నెలకొల్పి నిర్వర్తించాలనే విషయంలో తనకు తాను గానే దక్షిణాఫ్రికా ప్రభుత్వం సమయోచిత సూచనలు చేయగలదని శ్రీ మీనన్ ఆశించారు. నైరుతి ఆసియా గురించిన ఐక్యరాజ్య సమితి ఉప సంఘంలో దక్షిణాఫ్రికా సభ్యత్వం స్వీకరించక పోవడం విచారకరమంటూ, యిప్పటికైనా ముంచుకు పోయింది లేదని శ్రీ మీనన్ అన్నారు.

రాజీ తత్వానికి అనుగుణంగా వున్న 22 దేశాల తీర్మానానికి ప్రతిగా ఫిన్లాండు, డెన్మార్కు, స్వీడన్‌లు ప్రవేశ పెట్టిన ప్రత్యామ్నాయ తీర్మానాలను ఉపసంహరించుకోవలసిందిగా ఆ దేశాలను శ్రీ కృష్ణమీనన్ కోరారు.

దురాక్రమణ దారుల నెట్టివేత

నవంబర్ 4 వ తేదీన విద్యార్థి కాంగ్రెస్ నిరసన ప్రదర్శనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29

నవంబర్ 4 వ తేదీన దేశం అంతటా "దురాక్రమణదార్ల త్రోసివేత" దినాన్ని జరపటానికి అఖిల భారత విద్యార్థి కాంగ్రెస్ నిర్ణయించినది.

భారత భూ భాగాలను ఆక్రమించుకొని ఉన్న చైనా దురాక్రమణ దారులను వెనక్కి నెట్టివేయటానికిగాను దేశంలో యువ జనావళిని సమీకరించటానికి ఈ దినం తలపెట్టబడినది.

విద్యార్థులు ఈరోజున దేశంఅంతటా ప్రదర్శనలు, ఊరేగింపులు జరుపుతారు.

చైనా ఘాతుకత్వానికి నిరసన

కార్పొరేషన్ సమావేశంలో తీర్మానం

హైద్రాబాద్, అక్టోబర్ 29

లడక్ ప్రాంతంలో ఇటీవల భారత గస్తీ దళాలపై చైనా వారు సాగించిన అఘాయిత్యాన్ని ఖండిస్తున్న ఒక తీర్మానంపై హైద్రాబాద్ కార్పొరేషన్ సమావేశంలో నేడు అసమగ్రంగా చర్చ జరిగినది. తీర్మానాన్ని శ్రీ డి. సత్యనారాయణ శాస్త్రి ప్రతిపాదించగా శ్రీ కె. లక్ష్మీనారాయణ బలపరిచారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 29

నేడు జరగవలసి ఉన్న భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సెక్రటేరియట్ సమావేశం రేపటికి వాయిదా వేయబడినది.

కలకత్తా, అక్టోబర్ 29

పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల వచ్చిన వరదల్లో మొత్తం 69 మంది ప్రాణాలు కోల్పోయారు.

డెహ్రాడూన్, అక్టోబర్ 29

పంజాబ్‌లోని స్వితీలోయకు చెందిన కొండజాతి నాయకులు కొందరు నిన్నటి దినం ఇక్కడ దలైలామాను కలుసుకున్నారు.

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, అక్టోబర్ 29	
నేటి ప్రారంభ ధర	32.40
నేటి ధరముగింపు	32.38

గొప్ప దీపావళి అమ్మకం

28-10-59 నుంచి 8-11-1959 వరకు ఒక రూపాయిపై 10 న. పై. రిబేటు

హ్యాండ్ లూమ్ హౌస్

కోఠి, సుల్తాన్ బజార్, హైదరాబాద్.

అత్యున్నత ఫ్యాషన్లకు కేంద్రం

-: చీరలు :-

దీపావళి శుభ సమయంలో

మా ఖాతాదార్లకు, స్నేహితులకు హృదయపూర్వక అభినందన లర్పిస్తున్నాము

ఎస్. నరసింలు

బట్టల వ్యాపారస్తులు

సుల్తాన్ బజార్, :: హైదరాబాద్.

ఫోన్: 4907

సిల్కు, చేనేత చీరలు, మిల్లు బట్టలకు ప్రసిద్ధిగాంచిన కేంద్రం

రేపు, 31-10-59 వ తేదీన సాయంత్రం 7 గంటలు–రాత్రి 11 గంటల మధ్య మేము జరిపే మహాలక్ష్మి పూజకు విచ్చేయవలసినదిగా మీ అందరినీ ఆహ్వానిస్తున్నాము.

వికారి నామ సంవత్సరం

శుక్రవారం, అక్టోబర్ 30, 1959
ఆశ్వయుజ బహుళ త్రయోదశి
త్రయోదశి ఉ॥ 8-1
హస్త సా॥ 4-52
వర్జ్యం రా॥ 12-30 మొ॥ 2-2 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నంబరు: 4950

శుక్రవారం, అక్టోబర్ 30, 1959

చైనా పట్ల ఇండియా వైఖరి-1

ఢిల్లీలో జరిగిన గవర్నర్ల సమావేశంలో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చైనా దురాక్రమణ చర్యల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చినవి. గవర్నర్లు కూడా సరిహద్దుల రక్షణకు మరింత కట్టుదిట్టమైన ఏర్పాట్లు జరగాలని, చైనా పట్ల పాత వైఖరి పనికి రాదని చెప్పారట. ప్రజాభిప్రాయాన్ని అర్థం చేసుకొని చెప్పిన మాట ఇది.

లడక్ సంఘటనకు కొద్ది రోజుల క్రితం ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ చైనా ఈ దురాక్రమణ చర్యలను ఏదో దురుద్దేశంతో సాగిస్తున్నట్టుగా తనకు తోచటం లేదని అన్నారు. కాని ఇప్పుడు ఈ అభిప్రాయాన్ని మార్చుకొనక తప్పదు. చైనా పట్ల మనం అనుసరిస్తున్న విధానానికి ఇన్నాళ్లూ ఏవి ఆధారభూతంగా ఉన్నవో అవి ఇప్పుడు తారుమారైనవని నిర్ధారణ చేసుకొన వచ్చు. చైనా విషయంలో పంచశీల తారక మంత్రం కాదని స్పష్టమైనది.

చైనా ఉద్దేశమేమిటో ఊహించవలసిందే కాని నిర్ధారణగా మనకు తెలియదు. కాని ఆందోళనాత్మకమైన పరిస్థితి ఏర్పడిందని చైనాచర్యలు స్పష్టం చేసినవి. చైనా దురాక్రమణ కాండ ఆ దేశం తయారు చేసిన పటాల్లోనే వెల్లడైనది. ఆ పటాలలో భారత భూభాగాలను చేర్చినందుకు భారత ప్రభుత్వం తెలిపిన ఆక్షేపణలను లెక్కచేయక పోవటంలో చైనా తన దుర్బుద్ధిని వ్యక్తపరుచుకొన్నది. ఆ తర్వాత బుద్ధిపూర్వకంగా తన పటాల ప్రకారం నిజంగా మన సరిహద్దుల్లో దురాక్రమణ జరపటం ప్రారంభించింది. చైనా దురాక్రమణ చర్యలు నాలుగైదేళ్ల నుంచి సాగుతున్నప్పటికీ, వాటిని చిన్నచిన్న సంఘటనలుగా మాత్రమే భారత ప్రభుత్వం పరిగణించింది. లడక్ సంఘటనతో కాని భారత ప్రభుత్వం నిజ పరిస్థితిని గ్రహించ లేదు. లడక్‌లో 9 మంది భారతీయులను తుపాకులతో కాల్చి చంపిన చైనీస్ సైనిక దళం, విహారార్థం ఆ ప్రాంతంలో చొరబడినట్టిది కాదని, నిజానికి లడక్ ఆగ్నేయ భాగాన్నంతనీ ఆక్రమించుకొనటానికి చైనీస్ ప్రయత్నిస్తున్నారని తాజా వార్తలు తెలుపుతున్నవి. ఈ ప్రాంతం తమ భూభాగమైనట్టు చైనీస్ తమ పటాలలో చూపించారు. భారత భూభాగాలను కబళించటానికి వారు సన్నాహాలు చేసుకొన్నట్టు కూడా ఇప్పుడు తెలియ వచ్చింది.

సౌకర్యాలను చడీచప్పుడూ లేకుండా బాగా వృద్ధి చేసారు. గత నాలుగైదేళ్ళలోను కీలక స్థావరాలను ఆక్రమించుకొన్నారు. మన వైపు పరిస్థితి చూస్తే, లోపాలు, లోట్లు అనేకం కనిపిస్తున్నాయి. మొట్టమొదట అసలు చైనా ఆంతర్యాన్ని గ్రహించక పోవటంలో భారత ప్రభుత్వం పొరపాటు చేసింది. ఈ పొరపాటు వల్ల రక్షణ ఏర్పాట్లు చేయటానికి అవకాశం లేక పోయింది. మన సరిహద్దు ప్రాంతాలలో రాకపోకల సౌకర్యాలు లేవు. ఇటీవలనే సరిహద్దు రక్షణ బాధ్యతను సైనిక దళాలకు అప్పగించారు. మన మంచితనాన్ని బలహీనతగా పరిగణించి, బలహీనతను ఆసరాగా చేసుకొని చైనీస్ విజృంభిస్తున్నారు. నేఫా ప్రాంతం లోను, లడక్ ప్రాంతం లోను కూడా మనం ఇదే దురవస్థ నెదుర్కొంటున్నాం.

రణదివే వైఖరికి పూనా కమ్యూనిస్టుల వ్యతిరేకత

పూనా, అక్టోబర్ 28

చైనా - ఇండియా సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనే నిమిత్తం చర్చలు ప్రారంభించటానికిగాను చైనా మాక్ మోహన్ సరిహద్దును అంగీకరించాలని పూనా కమ్యూనిస్టు సంఘం నేడు ప్రకటించినది.

దేశం అంతటలోకీ ప్రప్రథమంగా పూనా కమ్యూనిస్టులు పార్టీ వైఖరిని వ్యతిరేకించారు.

సరిహద్దు వివాదం పట్ల ప్రధాని నెహ్రూ, భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కమిటీ సమర్థించినది.

మాక్ మోహన్ రేఖ సక్రమం కాదని రణదివే ప్రభృతులు చెప్తున్న వాదనను పూనా కమ్యూనిస్టులు ఖండించారు.

పెన్సిలిన్ వస్తువుల ధరల తగ్గింపు

త్వరలో ప్రకటన సంభవం

బొంబాయి, అక్టోబర్ 28

పూనాలోని హిందుస్తాన్ ఏంటిబయోటిక్స్ కర్మాగారంలో ఉత్పత్తి అవుతున్న పెన్సిలిన్ సరకుల ధరలు బాగా తగ్గింపబడతాయి. ఈ కర్మాగారం డైరెక్టర్ శ్రీ రాజా ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఇందుకు సంబంధించిన ప్రకటన త్వరలో జారీ చేయబడగలదని అన్నారు.

అధికోత్పత్తి సాధించినందు వల్ల ధరలలో నూటికి 40 వంతుల ధరలు గత సంవత్సరంలో తగ్గింపబడ్డాయి. ప్రస్తుతం 6 కోట్ల మెగా యూనిట్ల పెన్సిలిన్ అవసరం ఉంటుందని అంచనా వేయబడిందనీ, త్వరలోనే ఈ విషయంలో స్వయం సమృద్ధి సాధించడం సంభవమనీ శ్రీ రాజా అన్నారు. రష్యా సహాయంతో ఇటువంటి మరో కర్మాగారం స్థాపించే విషయం ప్రభుత్వ ఆలోచనలో ఉందని కూడా ఆయన వెల్లడించారు. వచ్చే సంవత్సరానికి స్వయం సమృద్ధి సాధించగలమని ఆయన అన్నారు.

పడదెబ్బకు 400 మంది హాజ్ యాత్రికుల మృతి

హైదరాబాద్, అక్టోబర్ 28

మక్కా, మదీనా వెళ్ళిన ముస్లిం హాజ్ యాత్రికులలో 400 మంది పడదెబ్బకు మరణించినట్లు కేంద్ర హాజ్ యాత్రికుల కమిటీకి సమాచారం అందిందని శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ వెల్లడించారు.

ఈ సంవత్సరం 20 వేల మంది హాజ్ యాత్రకు వెళ్ళారనీ, గత పదిహేను సంవత్సరాలలో ఇండియా నుంచి యింతమంది యాత్రికులు వెళ్ళలేదనీ వారన్నారు. సౌదీ అరేబియాలో కొందరు భారతీయ హాజ్ యాత్రికులు, స్వదేశానికి తిరిగి వచ్చేందుకు డబ్బులేక యిబ్బంది పడుతూన్న విషయం తెలిసి, వారి సహాయార్థం ప్రధాని నెహ్రూ అయిదు వేల రూపాయలు పంపారు.

హాజ్ యాత్రికుల కేరవేసే నౌకా సంస్థ వారు ప్రయాణ ఛార్జీలు పెంచడానికి ప్రభుత్వం అనుమతి నిరాకరించి

ఇండియా వైఖరిలో మార్పు అవసరం

చైనా విషయమై కేంద్ర ప్రభుత్వానికి గవర్నర్ల సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 28

చైనా పట్ల ఇండియా ప్రస్తుతం అనుసరిస్తున్న విధానంలో మార్పు రావాలని (తటస్థ విధానానికి భిన్నంగా కాకుండా) గవర్నర్ల సమావేశంలో నేడు పదేపదే ఉద్ఘాటించ బడినట్లు తెలుస్తున్నది.

ఉత్తర, ఈశాన్య ప్రాంతాలలో వేల మైళ్లదాకా విస్తరించుకొన్న భారత సరిహద్దులను రక్షించుకొనటానికి తగిన చర్యలు గైకొనబడాలని కూడా సమావేశంలో ప్రధానంగా పేర్కొనబడినట్టు తెలుస్తున్నది. ఇండియా, చైనా సరిహద్దు విషయం ప్రధానాంశంగా విదేశ వ్యవహారాలపై చర్చ అనంతరం గవర్నర్ల సమావేశం నేటి సాయంత్రంతో ముగిసినది.

చైనా పట్ల ఇండియా విధానంలో మార్పు రావలసిన అవసరాన్ని గూర్చి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నిన్నటి దినం సమావేశంలో సూచించినట్టు కూడా తెలుస్తున్నది. ఎన్నికలు, ఎన్నికల ఖర్చులనుతగ్గించటానికి సంబంధించినవిషయాలపై కూడా నేటి సమావేశంలో చర్చ జరిగినది.

భారత దేశ పారిశ్రామికాభివృద్ధి

మొరాకో అసెంబ్లీ అధ్యక్షుని ప్రశంస

బొంబాయి, అక్టోబర్ 27

ప్రథమ, ద్వితీయ ప్రణాళికల కాలంలో భారత దేశ పరిశ్రమలు బాగుగా అభివృద్ధి చెందాయనీ, భారత దేశపు పరిశ్రమాభివృద్ధిని పరిశీలించ డానికి ఒక పరిశీలక బృందాన్ని పంపమని తన ప్రభుత్వానికి సూచించగలననీ మొరాకో అసెంబ్లీ అధ్యక్షుడు యమ్. బి. బార్కా నేడిక్కడ వెల్లడించారు.

భారత ప్రభుత్వపు అతిథిగా ఒక వారం ఇచ్చట గడిపి శ్రీ బార్కా నేడు స్వదేశానికి బయలుదేరి వెళ్ళారు. పారిశ్రామిక రంగంలోనూ, సమాజాభివృద్ధి కార్యక్రమాలలోనూ భారత దేశం అభివృద్ధిచెందిన వ్యవసాయాభివృద్ధి, అధికాహారోత్పత్తులలో అంత అభివృద్ధి లేదని ఆయన అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి భారత దేశం అనుసరించిన విధానాలను తాము కూడా అనుసరించ గలమని ఆయన అన్నారు. మొరాకో, భారత దేశాల మధ్య వాణిజ్యాన్ని అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలు పరిశీలింప బడుతున్నాయని ఆయన వెల్లడించారు.

సహకార వ్యవసాయం

మూడు సంవత్సరాల క్రితం తమ దేశంలో సహకార వ్యవసాయ పద్ధతిని ప్రవేశ పెట్టామని, ఈ పద్ధతికి రైతుల ప్రోత్సాహం బాగుందని ఆయన అన్నారు. ఈ పద్ధతి ప్రకారం రైతులు ఎవరి యాజమాన్యపు హక్కును వారు నిలబెట్టు కుంటూ తమ వనరులను సమీకరించి, వినియోగించి అధికాహారోత్పత్తికి తోడ్పడుతున్నారని ఆయన అన్నారు.

పారిశ్రామిక రంగంలో పెట్టుబడి ధనం తమ దేశానికి లేదనీ, ప్రభుత్వంతో సమిష్టి యాజమాన్యానికి అంగీకరించే విదేశ పెట్టుబడిదారులను తాము ఆహ్వానించగలమనీ ఆయన అన్నారు.

ఆఫ్రికా సంయుక్త రాష్ట్రాల స్థాపన విషయంలో ఒక ప్రతిపాదన ఉందనీ, ఆర్థిక సుస్థిరతలేని ఇటువంటి సమాఖ్య నిర్మాణం ఆచరణయోగ్యం కాదనీ ఆయన అన్నారు.

రైలు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

పాలకొండ, అక్టోబర్ 27

గత శనివారం రాత్రి తిరుపూర్ స్టేషన్‌లో జరిగిన రైలు ప్రమాదంలో ఐదుగురు రైల్వే పనివారు గాయపడ్డారు.

స్టేషన్‌లో నిలిచి ఉన్న ఒక రైలు బండి తాలూకు బ్రేకు వానుకు, వేరొక షంటింగ్ యింజన్ వచ్చి గుద్దుకున్న కారణంగా, వీరు గాయపడ్డారు. షంటింగ్ యింజన్, బ్రేకువాను బాగా దెబ్బతిని పోయినాయి.

బాగ్‌బహారా దోపిడి

రాయపూర్, అక్టోబర్ 27

ఇక్కడకు 60 మైళ్ళ దూరంలో ఉన్న బాగ్‌బహారా గ్రామంలో అయిదుగురు సాయుధ దోపిడిదారులు ఒక యింటిలో జొరబడి 12 వేల రూపాయల ఆస్తి దోచుకు పోయినట్లు యిక్కడి పోలీసు అధికారులకు వర్తమ

అమరావతి ఉపఎన్నిక

శ్రీ బియానీ వ్యాఖ్య

అకోలా, అక్టోబర్ 27

అమరావతి ఉపఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిని ఎన్నిక కావడం, విదర్భ వ్యతిరేక వాదానికి బలమని భావించడం తప్పని మధ్యప్రదేశ్ మాజీ ఆర్థిక మంత్రి శ్రీ బ్రిజ్‌లాల్ బియానీ అన్నారు.

విదర్భ సమస్య చాలా పెద్ద విషయమనీ, సుమారు 80 లక్షల ప్రజలు గల 8 జిల్లాలకు సంబంధించిన సమస్య అనీ, ఒక నియోజక వర్గం ఫలితాలను బట్టి ఈ సమస్యను పరిష్కరించడానికి పూనుకొన రాదని ఆయన అన్నారు.

ప్రజాభిప్రాయాన్ని అవగాహన చేసుకోడానికి ప్రత్యేక విదర్భ వాదులు పోటీ చేసిన మొదటి ఎన్నిక ఇదేనని ఆయన అన్నారు. ఎన్నికలలో రాజకీయాల కంటె అభ్యర్థి వ్యక్తిత్వానికి అధిక ప్రాధాన్యం ఇవ్వబడిందని ఆయన అన్నారు.

బస్సు స్టాండులో బాణాసంచా పేలుడు

అంబాలా, అక్టోబర్ 27

అంబాలా (పంజాబ్) జిల్లా కాల్కా బస్సు స్టాండువద్ద దీపావళి టపాకాయల మూటను ఒక కూలివాడు క్రింద పడవేయడం వల్ల అక్కడి కక్కడ ముక్కలు ముక్కలై పోయాలు. ఒక ప్యాసింజర్‌కు గాయాలు తగిలాయి. టపాకాయల మూట తీసుకవెళ్తున్న ప్రయాణీకుడు రాంచంద్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

భూమి మీద అంగారక గ్రహ వాతావరణం

అల్బుకర్కీ, అక్టోబర్ 28

అంగారక గ్రహ వాతావరణ లక్షణాలు కొన్ని, భూమి మీద చాలా ప్రాంతాలలో కనుగొన బడ్డాయని, వృక్ష శాస్త్రజ్ఞులు ఖగోళ శాస్త్రజ్ఞులూ అయిన గార్ రిల్ తిఖోవ్ "సెలిస్టోపు వద్ద 60 సంవత్సరాలు" అనే గ్రంథంలో వ్రాశారు.

ఈశాన్య సైబీరియాలో ఓమ్యకోన్ ప్రాంతంలో శీతోష్ణ స్థితి అంగారక గ్రహంలో వలెనే అతి తీవ్రంగా వుంటుందనీ, అయినప్పటికీ అక్కడ సుమారు 200 రకాల చెట్లు పెరుగుతున్నాయనీ తిఖోవ్ వ్రాశారు. జీరోకు 60 డిగ్రీలు తక్కువ సెంటిగ్రేడ్‌లో అతి శీతలమైన మంచు తుపానులు వీస్తున్నప్పటికీ ఓమ్యకోన్‌లో చెట్లు, పొదలు, పూల మొక్కలు కూడా పెరుగుతున్నాయి.

గోధుమ ఊదా వర్ణం లేదా నీలి - ఊదారంగు మొక్కలతో కూడిన ఒక పెద్ద నీటి మడుగు లాంటిది పామీర్ పర్వతాలలో బాగా ఎత్తున కనుగొనబడింది. ఈ వృక్ష సంతతి రంగు అంగారక గ్రహంలో వుండవచ్చునని భావింపబడుతున్న మొక్కల రంగును పోలి వున్నది.

త్వరలోనే ఖగోళ వృక్ష శాస్త్రం ఖగోళ జీవ శాస్త్రంగా రూపొంద గలదని, ముమ్మందు రోదసి నౌకలు వెళ్లగల అంతరిక్ష గోళాల గురించి ఎంతో సమాచారాన్ని అది సమకూర్చ గలదనీ యీ శాస్త్రజ్ఞుడు వ్రాశారు.

కాబట్టి ఒక అంతర్గ్రాహ విజ్ఞాన పరిశోధనా కేంద్రంతో ఒక ప్రత్యేక ఖగోళ జీవశాస్త్ర విజ్ఞాన సంస్థను నెలకొల్ప వలసిన సమయం వచ్చిందని ప్రొఫెసర్ తిఖోవ్ వ్రాశారు.

— టాస్

సహకార వారోత్సవాలు

హైదరాబాద్, అక్టోబర్ 28

పారిశ్రామిక సహకార సంస్థల సమాఖ్య వారు నవంబర్ 7 నుంచి సహకార వారోత్సవాలు జరుప నున్నారు. ఈసందర్భంలోసహకారపారిశ్రామిక వస్తూత్పత్తుల ప్రదర్శనం ఏర్పాటు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండా లక్ష్మణ్ 7 వ తేదీ ఉదయం సహకార పతాకాన్నావిష్కరిస్తారు. ప్రదర్శనాన్ని శ్రీ మాధవరావు అన్వారీ ప్రారంభిస్తారు. లఘు పరిశ్రమల మంత్రి శ్రీ భగవంత రావు అధ్యక్షత వహిస్తారు.

వివిధ రాష్ట్రాలలో వికేంద్రీకరణ కార్యక్రమాలు

కేంద్ర మంత్రి శ్రీ డే వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 28

పంచాయతీ పథకం పద్ధతితో ఇటీవల రాజస్థాన్‌లో అమలు జరిగిన ప్రజాస్వామ్య అధికార వికేంద్రీకరణ వచ్చే ఏప్రిల్ లోగా మరో ఆరు రాష్ట్రాలలో అమలు జరుగ గలదని కేంద్ర సమాజాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. డే నేడు ఇక్కడ వెల్లడించారు.

కొంత కాలం క్రింతం ఆరంభిన దాని కంటె మరింత వేగంగా వికేంద్రీకరణ కార్యక్రమం అమలు జరుగుతున్నదని శ్రీ డే అన్నారు.

రాజస్థాన్‌లో పథకం అమలు జరపటం ఇదివరకే ప్రారంభమైనది. ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 1 వ తేదీ నుంచి వికేంద్రీకరణ కార్యక్రమం ప్రారంభమౌతుంది. పంజాబ్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, బొంబాయి రాష్ట్రాలు పథకం అమలు జరపటానికి గాను శాసనం చేసే విషయాన్ని పరిశీలిస్తున్నాయి.

మద్రాసు, మైసూర్, ఒరిస్సా, అస్సాం రాష్ట్రాలలో త్వరలోనే వికేంద్రీకరణ పథకం అమలు జరుగుతుంది.

నిజామాబాద్ సహకార సంఘాల అధ్యక్షుల సమావేశం

నిజామాబాద్, అక్టోబర్ 28

నిజామాబాద్ జిల్లాలోని సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం సోమవారం, సెంట్రల్ బ్యాంకు భవనంలో, శ్రీ కె. అచ్యుతరెడ్డి అధ్యక్షతన జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ కో ఆపరేటివ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మాధవరావు అన్వారీ సమావేశాన్ని ప్రారంభించారు. జిల్లా సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ కాసీనాథ్ రావు మక్పాల్కర్ ప్రతినిధులకు నాయకులకు స్వాగతం చెప్పారు.

సమావేశం ముందు రోజున, శ్రీ అన్వారీ సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకు, మార్కెటింగ్ సొసైటీలను సందర్శించారు. ఇక్కడ నుంచి బోధన్‌లోని టాకా సర్వసభ్య సమావేశానికి హాజరై, రుద్రూరు చేనేత సహకార సంఘాన్ని కూడా సందర్శించి, రెండు రోజులకు అధ్యక్షుడు కార్యాలయానికి సెలవు ప్రకటించారు.

విజయవాడలో సంగీత, నృత్య కళాశాల

హైదరాబాద్, అక్టోబర్ 28

విజయవాడలో సంగీత కళాశాల స్థాపిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 17 వేల రూపాయలు మంజూరు చేసింది. ఏటేటా ఈ కళాశాల నిర్వహణకు 35 వేలు ఖర్చు అవుతుందట.

హైదరాబాద్, సికింద్రాబాద్, విజయనగరం, తిరుపతి పట్టణాలలో సంగీత కళాశాలలున్నాయి. ఇది ఐదవ కళాశాల అవుతుంది.

పంజాబ్‌లో మున్సిపల్ ఎన్నికలు

అంబాలా, అక్టోబర్ 27

ఈ మధ్య పూర్తయిన వివిధ పురపాలక సంఘాల ఎన్నికలలో జన సంఘం బాగా మూడు రెట్లు పెరిగింది. ముప్పైం 67 పట్టణాలలో 34 పట్టణాలలో మాత్రమే ఈ పార్టీ ఎన్నికలలో పోటీ చేసింది. పార్టీ తరపున 145 మంది అభ్యర్థులు పోటీ చేశారు. కొన్ని పట్టణాలలో జన సంఘం శాఖలు స్వతంత్రంగా పోటీ చేయడానికి అనుమతించబడింది. కొన్ని పట్టణాలలో జన సంఘం బలపరచిన 50 మంది స్వతంత్రులు కూడా గెలిచారు. రాష్ట్రంలో 6 పట్టణాలలో అధికారాన్ని చేపట్టే అవకాశం జన సంఘానికి ఉన్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ కార్యవర్గంలోని స్థానిక సభ్యులు గత ఆదివారం సమావేశమై, గోవిందరాజుల వెంకట సుబ్బారావుగారి మరణానికి సంతాపాన్ని తెలిబుచ్చారు. సోమవారం అకాడమీ కార్యాలయానికి

శిఖరాగ్ర చర్చలకు పశ్చిమరాజ్యాలు సిద్ధం

ఐసెన్‌హోవర్ ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 28

బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ నాయకులు, తాను శిఖరాగ్ర సమావేశానికి సిద్ధంగా ఉన్నట్టు అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు ప్రకటించారు.

వచ్చే డిసెంబర్ నెల మధ్యకాలంలో శిఖరాగ్ర చర్చలకు రాగలనని జనరల్ డిగాల్ తెలియజేసినట్టు శ్రీ ఐసెన్‌హోవర్ ప్రకటించారు. అయితే సరిగా ఏ తేదీన, ఎక్కడ సమావేశం జరగాలో నిర్ణయం కాలేదని ఆయన అన్నారు. పశ్చిమ రాజ్యాలు తమ సన్నాహాలను త్వరగా పూర్తి చేసుకోవడానికి ఇదే సమయమని ఆయన అన్నారు. పశ్చిమ రాజ్యాలలో సమైక్యత, దృఢమై ఖరీలేని పక్షంలో శిఖరాగ్ర సమావేశానికి వెళ్ళటం అనుచితమని ఆయన అన్నారు.

ప్రతిష్టంభన సడలించటానికిగాను ఏదో ఒక విధంగా నిరాయుధీకరణ ప్రతిపాదనలను చేయటం అవసరమని కూడా ఆయన సూచించారు.

కేరళ పరిస్థితి మెరుగు

శ్రీ దాతార్ వివరణ

ఎర్నాకులం, అక్టోబర్ 27

ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలో ఉన్న కేరళ రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితులు స్పష్టంగా అభివృద్ధి చెందాయని హోం శాఖ ఉపమంత్రి శ్రీ దాతార్ నేడిక్కడ విలేఖరుల సమావేశంలో వెల్లడించారు.

శాంతి, భద్రతల పరిస్థితిని సక్రమంగా కాపాడడానికి ప్రస్తుత ప్రభుత్వం, ఉద్యోగులు చాలా శ్రద్ధ వహిస్తున్నారని ఆయన అన్నారు. కేరళ ఎన్నికలకై అవసరమైన సన్నాహాలు సంతృప్తికరంగా సాగుతున్నాయని శ్రీ దాతార్ అన్నారు. రాష్ట్రంలో వారం రోజుల పాటు పర్యటించి శ్రీ దాతార్ ఢిల్లీ వెళ్ళారు.

అనధికార కోర్టులో అక్రమ నిర్బంధం

జన్నారం పంచాయతీ పాలకుల అరెస్టు

కొత్తగూడెం, అక్టోబర్ 28

పాల్వంచ తాలూకా జన్నారం గ్రామంలో ఇద్దరు వ్యక్తులమధ్య వచ్చిన తగాదా విచారణ సందర్భంగా, అక్రమంగా జరిమానాలు విధించి, జరిమానా చెల్లించేదాకా అక్రమ నిర్బంధంలో వుంచారని ఆ గ్రామ పంచాయతీ అధ్యక్షు, ఉపాధ్యక్షులను, మరొక పంచాయతీసభ్యుని పోలీసులు అరెస్టు చేసి, జామీన్‌పై వదిలారు. అక్రమంగా వసూలు చేసిన జరిమానా మొత్తాన్ని పంచాయతీకి విరాళంగా జమ కట్టుకున్నారట.

పోలీసు దర్యాప్తు జరుగుతున్నది.

ఆల్జీరియా జాతీయ సైన్యాలకు ఇరాక్ సహాయం

బాగ్దాద్, అక్టోబర్ 28

మధ్య ప్రాచ్యంలో కెల్లా ఇరాక్ శక్తివంతమైన దేశమనీ, విదేశ దురాక్రమణను ప్రతిఘటించగలదనీ ప్రధాని జనరల్ అబ్దుల్ కరీమ్ కాశిమ్ నేడు ఇక్కడ అన్నారు.

ఆల్జీరియా జాతీయ దళాలకు తాము సహాయం చేస్తున్నట్టు జనరల్ కాశిమ్ వివరించారు. తనపై హత్యాప్రయత్నం జరగటానికి ఒక రోజు ముందు ఆల్జీరియన్లకు 5 లక్షల డాలర్ల విలువ చేసే ఆయుధాలు పంపినట్టు ఆయన వెల్లడించారు.

కాంపౌండర్ల జీతాలు

హైదరాబాద్, అక్టోబర్ 28

తెలంగాణాలో వుద్యోగం చేస్తున్న కాంపౌండర్లు విధిగా మెట్రిక్ పాసు కావాలనీ నిబంధన సడలించాలనీ, మెట్రిక్ పాసుకాని కాంపౌండర్లంతా రకం ఒకే రకంగా రూ. 50–120 స్కేలులో జీతాలు నిర్ణయించాలనీ, అప్పర్ డివిజన్ గుమాస్తాలకు 80–180 స్కేలులో [illegible] ఇండియన్ మెడిసిన్ శాఖలోని నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం వారు సోమవారం నాడు తీర్మానించారు.

రాయచూర్, అక్టోబర్ 28

రాయచూర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ 39, స్వతంత్రులు 27, ప్రజా సోషలిస్టు, కమ్యూనిస్టు, సోషలిస్టు, జనసంఘాలకు తలా మూడు సీట్లు వచ్చాయి.

మిగిలిన [illegible] పెద్ద [illegible] లో కూడా [illegible] మెజారిటీ లేదు.

మాతృదేశ రక్షణకు సైనిక దళం?

నాగాజాతి మహాసభ సూచన

జోర్హట్, అక్టోబర్ 28

సోదర భారతీయు లందరితో కలసి మాతృదేశ రక్షణకు నాగాజాతి సంసిద్ధమని మోకక్‌బంగ్‌లో జరిగిన నాగా జాతి తృతీయ వార్షిక మహాసభలో తీర్మానించారు.

నాగా కొండ ప్రాంతాలు, ట్యూన్సాంగ్ ప్రాంతాలలో ప్రత్యేక నాగా సైనిక దళం ఏర్పాటు చేయడానికి కూడా సమావేశంలో సూచన జరిగినట్లు అధికారరీత్యా నేడు తెలియవచ్చింది.

నాగా జాతీయ మహాసభ కార్యదర్శి శ్రీ జెస్సూకీ మోకక్‌బంగ్ సభలో ఆమోదించిన ముసాయిదా రాజ్యాంగం ప్రాతిపదికగా నాగా రాష్ట్ర నిర్మాణం విషయమై చర్చలు జరగాలనీ, యీ విషయమై నాగా జాతిలో భిన్నాభిప్రాయా లేమి లేవనీ నేడిక్కడ స్పష్ట పరిచారు.

